www.nagaranijam.com PRGI/RNI NO: APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com


# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 253 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 2 మంగళవారం, డిసెంబర్2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 253 | Rangareddy | Editor : Yela.Purushotham | 2 Tuesday , December 2025 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad



# హిల్ట్ పాలసీపై బిజెపి ఆందోళన

- గవర్నర్‌కు మెమోరాండం సమర్పణ
- ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలకు నిరసనగా డిసెంబర్ 7న ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా



**హైదరాబాద్ డిసెంబర్ 1 (నగరనిజం న్యూస్ )**హైదరాబాద్‌లోని అత్యంత విలువైన 9,292 ఎకరాల పారిశ్రామిక భూములను కారుచౌకగా ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ (హిల్ట్ పాలసీ–జీఓ నంబెర్ . 27)ని తక్షణమే నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు , బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారి నేతృత్వంలో బిజెపి నాయకుల బృందం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకి మెమోరాండం సమర్పించారు. ఈ బృందంలో ఎమ్మెల్సీలు అంజిరెడ్డి గారు, మల్క కొమురయ్య , బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గౌతం రావు , వీరేందర్ గౌడ్ , వేముల అశోక్ , బిజెపి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్.వి.సుభాష్ , జీహెచ్ఎంసీ బిజెపి ఫ్లోర్ లీడర్ శంకర్ యాదవ్ , డిప్యూటీ ఫ్లోర్ లీడర్ రాధా ధీరజ్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా రామచంద్ర రావు మాట్లడుతు ఈ పాలసీ ప్రకారం, ఓఆర్ఆర్ పరిధిలోని 22 ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ లోని 9,292 ఎకరాల భూమి మల్టీ-పర్పస్ యూజ్‌కి మార్చబడుతుంది, దాంతో ప్రభుత్వానికి వస్తున్న ఆదాయం గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. ప్రభుత్వం తీసుకుంటున్న జీవో ప్రక్రియ, మార్కెట్ విలువకు తక్కువగా 30–50% రేట్లే విధించడం ద్వారా, భూములు ప్రైవేట్ రియల్టర్స్ నెట్‌వర్క్‌కు తక్కువ ధరలో వెళ్ళే అవకాశాలు ఉన్నాయి. ఇది అతిపెద్ద కుంభకోణానికి తెరదీసే ప్రక్రియనేనని బిజెపి భావిస్తోంది. హైదరాబాద్‌లోని దాదాపు 9,000 ఎకరాల విలువైన పారిశ్రామిక భూములను రియల్ ఎస్టేట్ ప్రయోజనాల కోసం మార్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన హిల్ట్ పాలసీ తీవ్ర అవినీతికి దారితీస్తుందని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు విమర్శించారు. SRO రేట్లలో 30% మాత్రమే చెల్లించి భూములను కన్వర్ట్ చేసుకునే విధానం వేల కోట్ల రూపాయల ప్రజాసంపదను కోల్పోయేలా చేస్తోందని మండిపడ్డారు. ఈ పాలసీ వల్ల వేలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోవడంతో పాటు, రైతులకు తీవ్ర నష్టం జరిగే తీవ్రమైన పరిణామాలు చోటుచేసుకునే ప్రమాదం ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న ఈ ప్రజా వ్యతిరేక నిర్ణయాలకు నిరసనగా డిసెంబర్ 7న ఇందిరా పార్క్ వద్ద మహా

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ చౌటుప్పల్ మండలం నూతన కమిటీ నియామకం



**చౌటుప్పల్ డిసెంబర్ 1 (నగర నిజం) :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం చౌటుప్పల్ పట్టణ కేంద్రం లో చౌటుప్పల్ మండల అధ్యక్షులు కద్దాల యాదగిరి సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో రాష్ట్ర కమిటీ ఆదేశాలతో తెలంగాణ రాజ్యాధికార పార్టీ చౌటుప్పల్ మండలం నూతన కమిటీ ఎన్నుకోవటం జరిగింది. చౌటుప్పల్ మండల అధ్యక్షుడు కద్దాల యాదగిరి, ప్రధాన కార్యదర్శి అరూర్ శివ ప్రజాపతి,ఉపాధ్యక్షుడు పోలేపల్లి ప్రవీణ్ ప్రజాపతి,ఉపాధ్యక్షుడు ఎర్ర రాజు యాదవ్,కార్యదర్శి ఉడుగు మహేష్ గౌడ్, ప్రచార కార్యదర్శి ఎలుకరాజు నరేష్ రజక,కోశాధికారి రామకృష్ణ, కార్యవర్గ సభ్యులు సాయి ముదిరాజ్ లను నియమించారు. ఈ సందర్భం గా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ఏమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్థాపించిన తెలంగాణ రాజ్యాధికార పార్టి లో బీసీ, ఎస్సీ ,ఎస్టీ ,మైనార్టీ లను కలుపుకొని గ్రామ గ్రామాన పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలుపడం జరిగింది.

## ఇంజనీరింగ్ విద్యార్థికి వెస్సో సహాయం




**హైదరాబాద్ డిసెంబర్ 1 (నగరనిజం న్యూస్ )**హైదరాబాద్, బోరబండకు చెందిన విద్యార్థి భరత్ ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. కాలేజ్ తన ఇంటికి చాలా దూరంగా ఉన్న కారణంగా కాలేజ్ కు వెళ్లి రావడానికి కాలేజ్ బస్సు మినహా వేరే ప్రత్యామ్నాయం లేకపోయింది. తండ్రి శివరామకృష్ణ రైటర్ గా పని చేస్తారు. స్థిరమైన ఆదాయం లేని కారణంగా, బస్సు ఫీజు చెల్లించడం కష్టమైన పరిస్థితిలో, ఆయన ఆర్థిక సహాయానికై వెస్సో ట్రస్ట్ ను సంప్రదించారు. స్పందించిన వెస్సో ట్రస్టీలు గౌరవ దాతలు నందిగామ రాధ కృష్ణమాచారి దంపతుల సహకారంతో లకిడికపూల్ వాసవి కేంద్రంలో నిన్న జరిగిన ఒక సమావేశంలో విశ్రాంత హైకోర్టు జడ్జి బి. చంద్రకుమార్ చేతుల మీదుగా 15 వేల రూపాయల చెక్కును విద్యార్థి తండ్రి ధరణికోట శివరామకృష్ణ కు అందజేశారు. ఈ సందర్భంగా వెస్సో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఇతోధికంగా సహాయ పడుతున్న నందిగామ రాధ, కృష్ణమాచారి దంపతులను అభినందించారు.

## ప్రతి మండలానికి టీఎస్ లా న్యూస్ లీగల్అడ్వైజర్లు గా న్యాయవాదుల నియామకం

- న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్.



**సంగారెడ్డి డిసెంబర్ 1 (నగరనిజం న్యూస్ ):** సంగారెడ్డి జిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయవాదుల సమక్షంలో అందరి న్యాయవాదులను న్యాయవస్థను దృష్టిలో ఉంచుకొని మాట్లాడుతూ అందరి న్యాయవాదుల పరిజ్ఞానాన్ని సేవలను ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం న్యాయవాదులను ప్రతి మండలానికి లీగల్ అడ్వైజర్లుగా నియమించడం జరుగుతుందని న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. టీఎస్ లా న్యూస్ లీగల్ అడ్వైజర్లు, టీఎస్ లా న్యూస్ రిపోర్టర్లకు దిక్సూచిగా ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం బాధ్యతాయుతంగా ప్రణాళిక బద్ధంగా పనిచేస్తారని తెలిపారు.. ఈ సమావేశంలో హైకోర్టు అడ్వకేట్ కోమల సంతోష్ కుమార్ , అడ్వకేట్ సయ్యద్ నజీమ్ , సంగారెడ్డి జిల్లా కోర్ట్ అడ్వకేట్ పరంపర రావు , జూనియర్ అడ్వకేట్ శ్రీరాములు, టీఎస్ లా న్యూస్ మెదక్ జిల్లా చీఫ్ అడ్వైజర్ బీఎస్పీ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు నగులూరి స్వామి దాస్ , మెదక్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కాంటెస్టెడ్ ఎంపీ జీ సాయ గౌడ్ , రిపోర్టర్ సందీప్ గౌడ్ మరియు అడ్వకేట్లు పాల్గొన్నారు.


## ఊరి బయటే వైన్ షాపులు, ఒంటి గంటకే షాపులు ఓపెన్

**మునుగోడు:** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంలో మద్యం దుకాణాలపై ఆంక్షలు పెట్టి రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయం మైన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గో పాల్ రెడ్డి పట్టు వీడని విక్రమార్కు నిగా నిలిచాడు. మునుగోడు ని యోజకవర్గంలో వైన్ షాపుల ని ర్వ హణ విషయంలో శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగో పాల్ రెడ్డి సూచ నల ప్రకారమే మద్యం షాపులు ద క్కించుకున్న యజమానులు ఊరి బయటే వైన్ షాపులను ఓపెన్ చేశారు. మధ్యాహ్నం ఒంటిగంట తర్వా తే విక్రయాలు మొదలు పెట్టారు. సాయంత్రం 6 గంటలకు పర్మిట్ రూంలోకి అనుమతి స్తున్నారు. మద్యం షాపులకు కొత్తగా టెండర్లు వేసే సందర్భం లోనే ఊరి బయటే మద్యం విక్రయాలు జరపాలని, పర్మిట్ రూంలకు అనుమతిం చొద్దని పలు సూచనలు చేశారు రా జ్ గోపాల్ రెడ్డి.

## నవీన్ యాదవ్‌ని అభిందించిన ఆదిలీల ఫౌండేషన్ తెలంగాణా చర్మెన్ వీరబొమ్మ రమేష్



**హైదరాబాద్ డిసెంబర్ 1 (నగరనిజం న్యూస్):**జూబ్లి హిల్స్ ఎంఎల్ఏ గా విజయం సాధించిన నవీన్ యాదవ్ ని సోమవారం ఆయన నివాసానికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ శేర్లింగం పల్లి అబ్జర్వర్ ,ఆదిలీల ఫౌండేషన్ తెలంగాణా చర్మెన్ వీరబొమ్మ రమేష్ అభిందించారు. అలాగే ఆయన తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ ని కూడా కలిసి అభినందనలు తెలిపారు.



## పోల్కంపల్లి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కొండల్ గౌడ్

- ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ అభ్యర్థి కొండల్ గౌడ్
- సంక్షేమ పథకాలే అభ్యర్థులను గెలిపిస్తాయి..
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 1 ( నగరనిజం ) :** ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బీసీ నేత గుండ్ల కొండల్ గౌడ్ ను ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నేతలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని ఇబ్రహీంపట్నం క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొండల్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కొండల్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలుపుతూ గెలుపు కోసం కృషి చేయాలని తెలిపారు. సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించామని తెలిపారు. గత పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఆడపడుచులకు బస్సు సౌకర్యం, కల్పించామని తెలిపారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. ప్రలోభాలకు లోను కాకుండా గ్రామాభివృద్ధి కోసం కృషి చేసే పార్టీకి పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోల్కంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నేతలు, తదితరులు పాల్గొన్నారు.



నగరనిజం

2 మంగళవారం, డిసెంబర్ 2025

## సదస్సు జరిగేటప్పుడు ఫ్యూచర్ సిటీకి రావొద్దు

- పార్టీ నాయకులకు కార్యకర్తలకు సూచించిన కేఎల్ఆర్



**మహేశ్వరం,డిసెంబర్ 01 ,(నగరనిజం) :** తెలంగాణ రైజింగ్ 2025 భాగంగా డిసెంబర్ 8,9 తేదీల్లో జరిగే గ్లోబల్ సమ్మిట్ పనులను మరోసారి కేఎల్ ఆర్ పరిశీలించారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. రోడ్ల విస్తరణ, మరమ్మతులను కలియదిరిగారు. అనంతరం మీరా?న్ పేటలో 100 ఎకరాల్లో జరుగుతున్న గుడారాలు విద్యుత్ అలంకరణ పనులను కేఎల్ ఆర్ పరిశీలించారు. ఫ్యూచర్ సిటీకి మణిహారంగా నిలవనున్న గ్లోబల్ సమ్మిట్ పనులు వేగవంతం చేసేలా అన్ని శాఖల మధ్య సమన్వయం, అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలని కేఎల్ఆర్ సూచించారు. వచ్చే అతిథుల హెలిప్యాడ్లు, వాష్ రూమ్స్, పార్కింగ్ స్థలాల ఇబ్బందులు లేకుండా చూడాలని ఉన్నతాధికారులను కోరారు. 330 ఫీట్ల రోడ్డు సహా మెట్రో, అమరావతి, బెంగళూరు, ఓడరేవు, హైస్పీడ్ రైళ్లు, విమానాల కెనెక్టివిటీని ఫ్యూచర్ సిటీకి అనుసంధానం చేస్తే. గొప్ప మహానగరంగా మహేశ్వరం అభివృద్ధి చెందుతుందని కేఎల్ ఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచంలోని అన్నిరంగాల్లో ఉన్న గొప్ప వ్యక్తులు, ప్రముఖులను గ్లోబల్ సమ్మిట్ కు ఆహ్వానిస్తున్నామని అందువల్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు సదస్సు జరిగేటప్పుడు ఫ్యూచర్ సిటీకి రావొద్దని మరోసారి కేఎల్ ఆర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సభవట్ కృష్ణ నాయక్ కందుకూరు మాజీ జడ్పిటిసి ఏనుగు జంగారెడ్డి బొక్క జంగారెడ్డి దేప భాస్కర్ రెడ్డి నందిగామ నర్సింహ్మా, తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లి పాత తండా సర్పంచ్ స్థానానికి నామినేషన్ వేసిన నీలా మోహన్ నాయక్

- ప్రస్తుతం సిట్టింగ్ మాజీ ఎంపీపీగా ఉన్న నీలా మోహన్ నాయక్
- నీలా నాయక్ నామినేషన్ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ నేత మోహన్ నాయక్





**రాజేంద్రనగర్,డిసెంబర్ 1 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని మదనపల్లి పాత తండా సర్పంచ్ స్థానానికి కాంగ్రెస్ నాయకురాలు వాంకడావత్ నీలా మోహన్ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం శంషాబాద్ సిట్టింగ్ మాజీ వైస్ ఎంపీపీ గా ఉన్న నీలా మోహన్ నాయక్.... సర్పంచ్ పదవికి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఆమె నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ నేత, భర్త అయిన మోహన్ నాయక్ తదితర కుటుంబ సభ్యులు హాజరయ్యారు. గత ఐదేళ్ల క్రితం జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో మదనపల్లి ఎంపిటిసి స్థానం నుండి గెలుపొందిన నీలా మోహన్ నాయక్ ఆ తర్వాత వైస్ ఎంపీపీ గా ఎంపికయ్యారు. ఐదేళ్లపాటు శంషాబాద్ మండల్ వైస్ ఎంపీపీగా ఆమె పని చేశారు. అయితే ఈసారి గ్రామపంచాయతీ ఎన్నికల్లో మదనపల్లి పాత తండా సర్పంచ్ స్థానాన్ని ఎస్టీ మహిళలకు కేటాయించడంతో మోహన్ నాయక్ తన సతీమణి, సిట్టింగ్ మాజీ ఎంపీపీ నీలాను ఎన్నికల బరిలో దింపారు. దీంతో ఇప్పటివరకు వైస్ ఎంపీపీగా ఉన్న నీలా మోహన్ నాయక్.... ఇప్పుడు సర్పంచ్ పదవి కోసం బరిలో దిగి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.

# ఇందిరమ్మ ప్లాట్ల కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం





- శంషాబాద్ ఎమ్మార్వో రవీందర్ దత్
- పంచాయతీ పోరు ముగిసిన వెంటనే తొండుపల్లి ఇందిరమ్మ కాలనీ లో ఆక్రమణలను కూల్చివేస్తామన్న ఎమ్మార్వో
- తప్పుడు పత్రాలు సృష్టించి ఇందిరమ్మ ప్లాట్లు అమ్మేవారిని నమ్మరాదని హెచ్చరించిన రవీందర్ దత్
- బిల్ కలెక్టర్ రాజశేఖర్ అండతోనే ఇందిరమ్మ ప్లాట్లను కబ్జా చేస్తున్నారని ఎమ్మార్వో కు స్థానికుల ఫిర్యాదు

**రాజేంద్రనగర్,డిసెంబర్ 1 ( నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి ఇందిరమ్మ కాలనీ లో తప్పుడు పత్రాలతో ప్రభుత్వం భూములు, ఇందిరమ్మ ప్లాట్లను ఆక్రమించుకున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎమ్మార్వో రవీందర్ దత్ హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు ఇచ్చే అధికారం తమకే లేదని అలాంటిది తప్పుడు పత్రాలు సృష్టించి ఇందిరమ్మ ప్లాట్లను అమ్మే వారి పట్ల తస్మాత్ జాగ్రత్త అని ఎమ్మార్వో రవీందర్ దత్ ప్రజలను హెచ్చరించారు. మరోవైపు పంచాయతీ ఎన్నికల పోరు ముగిసిన వెంటనే ఇందిరమ్మ కాలనీలో ఆక్రమణలను తొలగించడంతో పాటు అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని ఆయన ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి ఇందిరమ్మ కాలనీ లో సుమారు 5 ఎకరాల ప్రభుత్వ భూమిలో 2007-08 మధ్యకాలంలో అప్పటి రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం గూడు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసింది. ఒక్కొక్కరికి 60 గజాల చొప్పున లబ్ధిదారులకు ఇందిరమ్మ పట్టాలు పంపిణీ చేశారు. ఈ మేరకు అప్పట్లో తాను సర్పంచ్ గా ఉన్నప్పుడు దాదాపు 147 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేయగా ఇంకా 28 ప్లాట్లు ఎవరికి పంపిణీ చేయలేదని తొండుపల్లి మాజీ సర్పంచ్ కొమ్ము గంటి అంజయ్య గౌడ్ తెలిపారు. అయితే ఖాళీగా పడి ఉన్న ఇందిరమ్మ ప్లాట్లను కొందరు తప్పుడు పత్రాలు సృష్టించి ఆక్రమించుకోవడమే కాకుండా అమాయకులకు అన్ని సొమ్ము చేసుకుంటున్నారని మాజీ సర్పంచ్ కొమ్ముగంటి అంజయ్య గౌడ్ తో పాటు గులాబీ పార్టీ రంగారెడ్డి జిల్లా సీనియర్ నేత రాచమల్ల జయసింహ, బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు బాత్కు శ్రీనివాస్ యాదవ్,ఎమ్మార్పీఎస్ నేత రమేష్, స్థానిక నేతలు బక్క శ్రీకాంత్, సుధాకర్ గౌడ్ తదితర నేతలు శంషాబాద్ ఎమ్మార్వో రవీందర్ దత్ కు ఇటీవల లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారం మీడియాలో కథనాలు రావడంతో స్పందించిన శంషాబాద్ ఎమ్మార్వో రవీందర్ దత్.... సోమవారం నాడు ఇందిరమ్మ కాలనీని సందర్శించి విచారణ చేపట్టారు. ఇందిరమ్మ కాలనీలో ఇందిరమ్మ స్థలాలను ఆక్రమించుకొని చేపట్టిన పలు నిర్మాణాలను ఆయన స్వయంగా పరిశీలించారు. అదేవిధంగా స్థానిక నేతలు ఆరోపిస్తున్నట్లుగా తప్పుడు పత్రాలు సృష్టించి అమాయకులకు విక్రయించిన వ్యవహారంపై ఆయన విచారణ చేపట్టారు. శంషాబాద్ పరిధిలో ఇళ్ల స్థలాలు పంపిణీ చేసే అధికారం రెవెన్యూ అధికారులుగా తమకే లేదని, అలాంటిది తప్పుడు పత్రాలు సృష్టించి ఇందిరమ్మ ప్లాట్లను అమ్మే వారి పట్ల అమాయకులు జాగ్రత్తగా ఉండాలని ఎమ్మార్వో రవీందర్ దత్ హెచ్చరించారు. మరోవైపు తప్పుడు పత్రాలు సృష్టించి ఇందిరమ్మ కాలనీలో ప్లాట్లను కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ప్రకటించారు. ప్రస్తుతం గ్రామపంచాయతీ ఎన్నికలు కొనసాగుతున్నందున పోలింగ్ ముగిసిన వెంటనే ఇందిరమ్మ కాలనీలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని ఎమ్మార్వో రవీందర్ దత్ స్పష్టం చేశారు.

### బిల్ కలెక్టర్ రాజశేఖర్ పాత్ర పై విచారణ జరిపించాలి: నేతల ఫిర్యాదు

తొండుపల్లి ఇందిరమ్మ కాలనీలో ఇందిరమ్మ ప్లాట్ల ఆక్రమణ వ్యవహారం విషయంలో మున్సిపల్ బిల్ కలెక్టర్ రాజశేఖర్ పాత్ర పై మాజీ సర్పంచ్ కొమ్ముగంటి అంజయ్య, బీఆర్ఎస్ నేత రాచమల్ల జయసింహ, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు బాత్కు శ్రీనివాస్ యాదవ్, స్థానిక నేతలు పెదిరిపాటి సుధాకర్ గౌడ్, కొత్తూరు రమేష్, కొత్తూరు నరసింహ, మంద రవి, రాచమల్ల రాజు, తుప్పర అశోక్, తదితరులు ఎమ్మార్వో రవీందర్ దత్ కు ఫిర్యాదు చేశారు. ఇందిరమ్మ కాలనీలో ఇందిరమ్మ ప్లాట్ల గోల్మాల్ వ్యవహారంలో బిల్ కలెక్టర్ రాజశేఖర్ పాత్ర ఉందని, ఆయన సహకారంతోనే అక్రమార్కులు ఇందిరమ్మ ప్లాట్లు కబ్జా చేస్తున్నారని వారు ఎమ్మార్వో కు ఫిర్యాదు చేశారు. బిల్ కలెక్టర్ రాజశేఖర్ మద్దతుతోనే ఆక్రమణదారులు ఇందిరమ్మ ప్లాట్లను ఆక్రమించుకొని ఇతరులకు విక్రయించారని వారు ఎమ్మార్వో దృష్టికి తీసుకువచ్చారు. భూ కబ్జాకు పాల్పడిన వారిలో ఓ మీడియా ప్రతినిధి కూడా ఉన్నారని వారు ఎమ్మార్వో దృష్టికి తీసుకొచ్చారు.దీనికి స్పందించిన ఎమ్మార్వో రవీందర్ దత్.... ఇందిరమ్మ ప్లాట్ల కబ్జా వ్యవహారంలో ఎంతటి వారు ఉన్నా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని, అందరిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తీవ్రంగా హెచ్చరించారు.









## సదస్సు జరిగేటప్పుడు ఫ్యూచర్ సిటీకి రావొద్దు

- పార్టీ నాయకులకు

కార్యకర్తలకు సూచించిన కేఎల్ఆర్



**మహేశ్వరం,డిసెంబర్ 01 ,(నగరనిజం) :** తెలంగాణ రైజింగ్ 2025 భాగంగా డిసెంబర్ 8,9 తేదీల్లో జరిగే గ్లోబల్ సమ్మిట్ పనులను మరోసారి కేఎల్ ఆర్ పరిశీలించారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. రోడ్ల విస్తరణ, మరమ్మతులను కలియదిరిగారు. అనంతరం మీరా?న్ పేటలో 100 ఎకరాల్లో జరుగుతున్న గుడారాలు విద్యుత్ అలంకరణ పనులను కేఎల్ ఆర్ పరిశీలించారు. ఫ్యూచర్ సిటీకి మణిహారంగా నిలవనున్న గ్లోబల్ సమ్మిట్ పనులు వేగవంతం చేసేలా అన్ని శాఖల మధ్య సమన్వయం, అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలని కేఎల్ఆర్ సూచించారు. వచ్చే అతిథుల హెలిప్యాడ్లు, వాష్ రూమ్స్, పార్కింగ్ స్థలాల ఇబ్బందులు లేకుండా చూడాలని ఉన్నతాధికారులను కోరారు. 330 ఫీట్ల రోడ్డు సహా మెట్రో, అమరావతి, బెంగళూరు, ఓడరేవు, హైస్పీడ్ రైళ్లు, విమానాల కెనెక్టివిటీని ఫ్యూచర్ సిటీకి అనుసంధానం చేస్తే. గొప్ప మహానగరంగా మహేశ్వరం అభివృద్ధి చెందుతుందని కేఎల్ ఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రపంచంలోని అన్నిరంగాల్లో ఉన్న గొప్ప వ్యక్తులు, ప్రముఖులను గ్లోబల్ సమ్మిట్ కు ఆహ్వానిస్తున్నామని అందువల్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు సదస్సు జరిగేటప్పుడు ఫ్యూచర్ సిటీకి రావొద్దని మరోసారి కేఎల్ ఆర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సభవట్ కృష్ణ నాయక్ కందుకూరు మాజీ జడ్పిటిసి ఏనుగు జంగారెడ్డి బొక్క జంగారెడ్డి దేప భాస్కర్ రెడ్డి నందిగామ నర్సింహ్మా, తదితరులు పాల్గొన్నారు.

## మెజారిటీ సర్పంచ్ స్థానాలను బిజెపి కైవసం చేసుకుంటుంది





- అభ్యర్థుల గెలుపు కోసం నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలి
- నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్

**మహేశ్వరం, డిసెంబర్ 01, (నగరనిజం):** స్థానిక ఎన్నికల్లో మెజారిటీ సర్పంచ్ స్థానాలను బిజెపి కైవసం చేసుకుంటామని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ పేర్కొన్నారు. సోమవారం మహేశ్వరం మండలం బీజేపీ అధ్యక్షుడు యాదీష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కదారి జంగయ్య యాదవ్ సమన్వయంతో నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో అందెల శ్రీరాములు యాదవ్ సమక్షంలో మొహబ్బత్ నగర్ బీఆర్ఎస్ నాయకులు బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా వారికి అందెల బిజెపి కండువ వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అందెల మాట్లాడుతూ మహేశ్వరం మండలంలో భారతీయ జనతా పార్టీ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేలా కృషిచేయలన్నారు. స్థానిక సమస్యల పరిష్కారంతోపాటు గ్రామాల అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ ఎల్లవేళలా కట్టుబడి ఉంటుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రామ్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు మల్లారెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, తుమ్మటి కృష్ణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# దుండిగల్ రోడ్డుపై మద్యం దుకాణం కోసం అక్రమ షెడ్లు - ప్రజా భద్రతకు ముప్పు







**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 1 (నగర నిజం ప్రతినిధి):** దుండిగల్ ప్రధాన రహదారిలో కైసర్ నగర్ వెళ్లే మార్గంలో ఆకుల సతీష్, నల్ల జై శంకర్ గౌడ్ పేర్లతో మద్యం దుకాణం కోసం రోడ్డుపై అక్రమ షెడ్ల నిర్మాణం జరుగుతుండడం స్థానికుల ఆగ్రహానికి కారణమైంది.సర్వే నంబర్లు 350, 351 ప్రాంతంలో ఉన్న ఆక్సిజన్ హెూమ్స్ అపార్ట్‌మెంట్‌కు కేటాయించిన వెనుక భాగం స్థలం, పాదచారుల మార్గం, కైసర్ నగర్ రహదారి రక్షిత ప్రదేశం ఆక్రమించి దాదాపు 12 పెద్ద షెడ్లు కట్టడం జరిగింది. ఈ నిర్మాణాలకు ఎటువంటి పురపాలక లేదా మహానగర అభివృద్ధి సంస్థ అనుమతులు లేవని నివాసితులు తెలిపారు.ఈ షెడ్లు బాచుపలి-దుండిగల్ ప్రధాన రహదారి కూడలిలో ఉండడంతో, ఇప్పటికే రద్దీగా ఉన్న ఈ ప్రాంతంలో మరింత ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. "మద్యం మార్కెట్" పేరుతో అక్కడ ప్రారంభమైన దుకాణం వల్ల వాహనాలు రహదారిపైనే నిలిపివేయడంతో తీవ్రమైన రద్దీ, ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇది ప్రజా భద్రతకు ముప్పుగా మారింది. ఆక్సిజన్ హెూమ్స్ వెనుక ప్రవేశ ద్వారం వద్ద ఉన్న 10 మీటర్ల వెనుక భాగం ప్రాంతంలో కూడా ఎటువంటి అనుమతులు లేకుండా షెడ్లు కట్టడం G.H.M.C భవన నియమాలకు విరుద్ధమని నివాసితులు పేర్కొన్నారు.ఇంత పెద్ద స్థాయిలో అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే పట్టణ ప్రణాళిక అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, ఎవరి సహకారంతో ఈ పనులు సాగుతున్నాయో ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత శాఖలు వెంటనే స్పందించి ఈ అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రజా భద్రతను కాపాడాలని వారు విజ్ఞప్తి చేశారు.



# మదనపల్లి కొత్త తండా సర్పంచ్ స్థానానికి నామినేషన్ వేసిన కొర్ర నీలా దేవా నాయక్

- కొత్త తండాలో మరోసారి విజయం తమదేనని మాజీ సర్పంచ్ కొర్ర దేవా నాయక్ ధీమా



**రాజేంద్రనగర్,డిసెంబర్ 1 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని మదనపల్లి కొత్త తండా సర్పంచ్ స్థానానికి కొర్ర నీలా దేవా నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ మేరకు స్థానిక మాజీ సర్పంచ్, నీలా భర్త కొర్ర దేవా నాయక్ నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పాల్గొన్నారు. మరోవైపు పంచాయతీ సంగ్రామంలో మరోసారి తమదే విజయం అని దేవా నాయక్ విశ్వాసం ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని మదనపల్లి కొత్త తండా ఐదేళ్ల క్రితం గ్రామపంచాయతీగా అవతరించింది. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 500 ఓట్లు ఉన్న ప్రతి తండాను గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయడంతో గిరిజనులకు రాజకీయ అవకాశం, పదవీ యోగం కలిసి వచ్చింది. ఈ నేపథ్యంలో మదనపల్లి కొత్త తండా గ్రామ పంచాయతీగా అవతరించగానే ఐదేళ్ల క్రితం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కొర్ర దేవా నాయక్ సర్పంచ్ గా ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆయన ఐదేళ్ల పదవీకాలం పూర్తి కావడం, గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానం ఎస్టీ మహిళలకు రిజర్వుడు కావడంతో దేవా నాయక్ తన సతీమణి నీలా ను బరిలో దింపారు. ఈ మేరకు తల సతీమణి నీలాను మదనపల్లి కొత్త తండా సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మాజీ సర్పంచ్ దేవా నాయక్.... ఈసారి పంచాయతీ ఎన్నికల్లో కూడా తమదే విజయమని విశ్వాసం ప్రకటించారు. ఐదేళ్ల పదవీకాలంలో మదనపల్లి కొత్త తండా అభివృద్ధికి తాను ఎంతగానో కృషి చేశానని, తాను చేసిన అభివృద్ధి పనులే తన సతీమణి విజయానికి దోహదపడతాయని ఆయన విశ్వాసం ప్రకటించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అకాడమిక్ ఆడిట్




**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 1 ( నగరనిజం ) :** ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2022-23 మరియు 2023-24 విద్యా సంవత్సరాల గాను అకాడమిక్ ఆడిట్ నిర్వహించారు. ఈ ఆడిట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.సురేష్ బాబు నేతృతంలో జరిగింది. అదేవిధంగా కళాశాల విద్యాశాఖ తరఫున అకాడమిక్ ఆఫీసర్ డాక్టర్ ఇన్నా రెడ్డి పర్యవేక్షకులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా కళాశాలలోని విద్యార్థుల ఉత్తీర్ణత శాతం, విద్యార్థుల హాజరు పట్టిక, విద్యార్థుల పురోగతి, ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ, తరగతి గదుల నిర్వహణ, వివిధ కార్యక్రమాల కార్యక్రమాలు, మరియు తదితర రికార్డులను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ పి. సురేష్ బాబు మాట్లాడుతూ... అధ్యాపకులు నిర్వహించిన అన్ని రికార్డులు రాబోయే కళాశాల న్యాక్ గ్రేడ్ కు ఉపయోగపడతాయని అందువలన రాబోయే సంవత్సరాలకు రికార్డులను సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ విద్యార్థులకు ఎస్.రాధిక అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే. సురేష్, అధ్యాపకులు డి.ఎస్. ఎస్. ఆర్. కృష్ణ, ఎన్.సురేష్, నరేందర్ రెడ్డి, జీ.రవికుమార్, డాక్టర్ రమేష్ ,డాక్టర్ డివిరావు, రాకేష్ భవాని, విద్యార్థులు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# జీడిమెట్లలో నాలా ఆక్రమణ.. అధికారుల నిర్లక్ష్యంపై ఆకుల సతీష్ టీం ఆగ్రహం!




**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 1 (నగర నిజం ప్రతినిధి):** జీడిమెట్ల 132వ విభాగంలోని గణేష్ హౌసింగ్ కాలనీ వద్ద ఫాక్ సాగర్ నాలా ఆక్రమించి అక్రమ భవన నిర్మాణం కొనసాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ భవనంపై మున్సిపల్ అధికారులు సీజ్ చర్యలు తీసుకున్నప్పటికీ, అనంతరం అనుమతులను రద్దు చేసిన విషయం తెలిసిందే. అయితే, భవన యజమాని మేడ్చల్ జిల్లా కోర్టు నుండి రక్షణ పొందే విధంగా మున్సిపల్ అధికారులు సహకరించారని స్థానికులు తీవ్రంగా విమర్శించారు.భవనం పూర్తయి వ్యాపార దుకాణాలు ప్రారంభమైనా, ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం పట్ల ఆకుల సతీష్ టీం నిరసన వ్యక్తం చేసింది. ఫాక్ సాగర్ నాలా ఆక్రమణను తొలగించడంలో జిహెచ్ఎంసి అధికారులకు చిత్తశుద్ధి లేదని ఆకుల సతీష్ టీం మండిపడింది. ప్రజల ఆస్తులు, నాలాల పరిరక్షణలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని, వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# పెద్దతూప్ర తండాలో మూడు వార్డులు ఏకగ్రీవం

- మూడు వార్డులను కైవసం చేసుకున్న గులాబీ పార్టీ
- మీడియాకు వివరాలు వెల్లడించిన సర్పంచ్ అభ్యర్థి బిక్యా నాయక్



**రాజేంద్రనగర్,డిసెంబర్ 1 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్దతూప్ర తాండ గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి మూడు వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. మూడు వార్డు స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతు దారులు విజయం సాధించినట్లు ఆ పార్టీ మద్దతు దారు సర్పంచ్ అభ్యర్థి బిక్యా నాయక్ వెల్లడించారు. పెద్దతూప్ర తాండ గ్రామపంచాయతీ లోని 7 వార్డులకు 15 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో 3వ వార్డు నుండి కేతావత్ గోవింద్ నాయక్, 4వ వార్డులో మూడావత్ మౌనిక భాస్కర్, ఎనిమిదవ వార్డులో మూడావత్ బుజ్జి లక్ష్మణ్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు బీఆర్ఎస్ నేత, సర్పంచ్ అభ్యర్థి బిక్యా నాయక్ మీడియాకు వెల్లడించారు. మూడు వార్డుల్లో బీఆర్ఎస్ మద్దతుదారులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఆయన తండా వాసులతోపాటు నాయకులందరికీ కృతజ్ఞతలు చెప్పారు.

# మనోహరాబాద్‌లో చీరల అనుష భాస్కర్ యాదవ్ సర్పంచ్ నామినేషన్ దాఖలు



**మెదక్ బ్యూరో:** మనోహరాబాద్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి చీరల అనుష భాస్కర్ యాదవ్ నేడు తన నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ అభ్యర్థులు పాశం మహిపాల్ యాదవ్, కేశపోయిన నర్సింగ్ యాదవ్, ఇమాపురం శివకుమార్ గౌడ్, గంగయ్య యాదవ్, సందీప్ యాదవ్, నరసింహులు యాదవ్, వెంకటకృష్ణ, హిమాపురం జగన్ గౌడ్ నామినేషన్లు కూడా దాఖలు చేశారు.
నామినేషన్ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొత్తూరులో ప్రేమికుల ఆత్మహత్య కేసు సంచలనం

- పరిశీలిస్తున్న శంషాబాద్ ఏసిపి శ్రీకాంత్ గౌడ్



**షాద్ నగర్, 1 డిసెంబర్ (నగర నిజం) :** కొత్తూరు మండల కేంద్రంలో ఇద్దరు ప్రేమికుల ఆత్మహత్య కలకలం రేపింది. బీహార్ నుంచి వలసవచ్చిన ఒక ట్రక్ డ్రైవర్ కుటుంబానికి చెందిన యువతి అనామిక (21), అదే కంపెనీలో పనిచేస్తున్న ధనుంజయ్ (25) ప్రేమలో ఉన్నారు. గత మూడు రోజులుగా అనామిక ఉద్యోగానికి హాజరు కాకపోవడంతో ఆమెను చూసేందుకు వచ్చిన ధనుంజయ్, ఆమె ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరేసుకున్న స్థితిలో కనిపించడంతో తీవ్ర మనస్థాపానికి గురై తానేను కూడా ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పిర్యాదు అందుకున్న కొత్తూరు సిఐ నరసయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. ఇంట్లో ఉన్న సీసీ కెమెరా ఫుటేజ్‌ను స్వాధీనం చేసుకున్నప్పటికీ అవి సరిగా పనిచేయకపోవడంతో పూర్తి వివరాల కోసం మరింత విచారణ కొనసాగిస్తున్నారు. సంఘటన స్థలాన్ని శంషాబాద్ ఎసిపి పరిశీలించారు. ఈ ఘటనతో కొత్తూరులో విషాదఛాయలు అలముకున్నాయి.





# చింతల్‌లో ఘనంగా గీతా జయంతి వేడుకలు



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 1 (నగర నిజం ప్రతినిధి):** చింతల్‌లోని భాగ్యరథి జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఆధ్వర్యంలో గీతా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు భగవద్గీతలోని సంస్కృత శ్లోకాలను పఠించి, వాటి అర్థాలను ఆసక్తిగా అధ్యయనం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ, శ్రీకృష్ణుడి బోధనలు మనిషి జీవితంలో కర్తవ్యబోధనకు మార్గదర్శకంగా నిలుస్తాయని, కర్మను ఫలాపేక్ష లేకుండా చేయాలనే సూత్రాన్ని భగవద్గీత బోధిస్తుందని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, "భగవద్గీత జీవన మార్గాన్ని సన్మార్గంలో నడిపించే శాశ్వత గ్రంథం. మనిషి ఎలా జీవించాలో, కష్టసమయాల్లో మనోధైర్యం ఎలా నిలుపుకోవాలో గీత బోధనలు స్పష్టంగా వివరిస్తాయి" అన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు కె. రామకృష్ణ, జి. రమేష్ బాబు, నల్ల జై శంకర్ గౌడ్ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.





## కొత్తూరు హనుమాన్ దేవాలయంలో అన్నప్రసాదం కార్యక్రమం ప్రారంభం



**షాద్ నగర్, 1 డిసెంబర్ (నగర నిజం) :** కొత్తూరులో హనుమాన్ దేవాలయంలో ఈనెల 1-12-2025 సోమవారం నుండి జనవరి 3 వరకు అన్నప్రసాదం కార్యక్రమం ప్రారంభించినట్లు అయ్యప్ప సేవ సమితి సభ్యులు తెలిపారు. దివ్యంగా కొనసాగుతున్న ఈ కార్యక్రమం 14వ సంవత్సరంలో అడుగుపెడుతుండగా, సతీష్ నాయర్ గురుస్వామి దీవెనలతో, గిరీష్ నాయర్ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వివరించారు.కార్యక్రమాన్ని లక్ష్మయ్య యాదవ్ గురుస్వామి, దాసరి నరసింహ గురుస్వామి, మాదారం నరసింహ గురుస్వామి, నాగరాజు గురుస్వామి ప్రారంభించగా, కొత్తూరు అయ్యప్ప సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## పోతారం గ్రామంలో పుట్ట వాణి వీరేష్ సర్పంచ్‌గా నామినేషన్

- 8 మంది వార్డు సభ్యులు బరిలో



**మెదక్ బ్యూరో: నగర నిజం:** మెదక్ జిల్లా పోతారం గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి పుట్ట వాణి వీరేష్ నేడు నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 8 మంది వార్డు సభ్యులు కూడా తమ నామినేషన్లు సమర్పించారు.

**వార్డు సభ్యుల వివరాలు:**
కత్తి నరేష్ -1వ వార్డు, కుక్కల స్వరూప - 2వ వార్డు, కుమ్మరి సత్యనారాయణ - 3వ వార్డు,చెలిమెల అంజాగాడు -4వ వార్డు, సంకి నవీన్ -5వ వార్డు, మస్కూరి లావణ్య - 6వ వార్డు, ముంయడి శ్రీలత -7వ వార్డు, చెలిమెల శ్రీహరి గౌడ్ -8వ వార్డు సర్పంచ్ అభ్యర్థి వీరేష్ నామినేషన్ సమయంలో గ్రామస్థులు, అనుచరులు భారీగా హాజరయ్యారు.

## ముకునూర్ లో సీపీఐ నూతన కార్యాలయం ప్రారంభం




**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 1 ( నగరనిజం ) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో ముకు నూరు గ్రామంలో జరిగే సర్పంచ్ ఎన్నికల్లో అన్ని వార్డు మెంబర్ల స్థానాలకు పోటీలో ఉంటుందని సీపీఐ రాష్ట్ర నాయకులు కావాలి నర్సింహ కావలి నర్సింహా తెలిపారు. సోమవారం ఇబ్రహీంపట్నం మండలం ముకునూర్ గ్రామంలో సీపీఐ నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదల పక్షాన పోరాటం చేసే ఎర్రజెండాకు ప్రజలు అండగా ఉండాలన్నారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పేద ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే కమ్యూనిస్టు నాయకులను గెలిపించాలని ఆయన కోరారు. స్వార్ధ రాజకీయాలు ఉండే ఈ రోజుల్లో కమ్యూనిస్టులు చాలా అవసరమని రాబోయే రోజుల్లో కమ్యూనిస్టు రాజ్యం రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కావలి సురేష్, సహాయ కార్యదర్శి సూర్యం, మాజీ కార్యదర్శి ములుగు నర్సింహా, సిపిఐ జిల్లా నాయకులు శివరామ, లక్ష్మయ్య, శివరాల యాదయ్య, మాజీ సర్పంచ్ కురుమిద్ద యాదయ్య, గ్రామ శాఖ కార్యదర్శి సీతయ్య, పంది బిక్షపతి, యాదయ్య, పెంటయ్య, బుగ్గయ్య, జంగయ్య, లక్ష్మణ్, మల్లేష్, పాండు కిరణ్, యంజాల కిరణ్, దర్శన్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని విద్యార్థుల ర్యాలీ



**చౌటుప్పల్ డిసెంబర్ 1 (నగర నిజం) :** పెండింగ్ లో ఉన్న 10 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు రాకేష్ దత్త ఖమ్మం నుంచి హైదరాబాద్ వరకు చేస్తున్న పాద యాత్రలో భాగంగా 15 వ రోజు యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ కు చేరుకోవడం జరిగింది. చౌటుప్పల్ లో దాదాపు 300 మంది విద్యార్థులతో కలిసి చిన్న కొండూరు రోడ్ గాంధీ పార్క్ నుంచి బస్టాండ్ చౌరస్తా వరకు పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాకేష్ దత్త మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని లేని పక్షంలో విద్యార్థుల సర్టిఫికెట్ లు మంజూరు చేయాలని జీవో విడుదల చేయాలని , అలాగే మహిళలకు ఫ్రీ బస్ కాదు , ఫీజు రీయింబర్స్ మెంట్ కావాలి అని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఖమ్మం బీసీ టౌన్ ప్రెసిడెంట్ గోనె , విద్యార్థి నాయకుడు ముదిగొండ పవన్ , జక్కుల రాజేష్ , సాయి వినయ్ , భాషాబోయిన ఉపేందర్ రోహిత్ , యువరాజు విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# గ్లోబల్ సమ్మిట్ పనులను వేగవంతం చేయాలి





- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- వివిధ దేశాల, రాష్ట్రాల నుండి వచ్చే అతిథులకు అన్ని సదుపాయాలు కల్పించాలి
- గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లలో ఎలాంటి పొరపాట్లకు తావివొద్దు
- ఫ్యూచర్ సిటి డెవలప్మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక ఐఏఎస్

**రంగారెడ్డి జిల్లా, డిసెంబర్ 1 ( నగరనిజం ) :** రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలం ఫ్యూచర్ సిటీలో నిర్వహించే గ్లోబల్ సమ్మిట్ కు సంబంధించి పూర్తి కానీ పనులను వేగవంతగా పూర్తి చేయాలని, అధికారులు సమన్వయంతో పని చేయాలని ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక ( ఐఏఎస్ ) సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలం ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 8 మరియు 9వ తేదీలలో నిర్వహించే గ్లోబల్ సమ్మిట్ పై ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక ఐఏఎస్, రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు, అడిషనల్ డిజి డి.ఎస్.చౌహాన్ లతో కలిసి అన్ని విభాగాల హెచ్ఓడీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్లోబల్ సమ్మిట్ పనులు వేగవంతంగా పూర్తి చేసేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. వివిధ దేశాల నుండి, రాష్ట్రాల నుండి వచ్చే అతిథులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్నీ రకాల సదుపాయాలను కల్పించాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా తమకు కేటాయించిన పనులను ప్రతి ఒక్కరు బాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని, ఇంటర్నెట్ సౌకర్యంలో అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. రవాణా సౌకర్యం, త్రాగునీరు, మరుగుదొడ్లు, హెలిప్యాడ్లు, పార్కింగ్ స్థలాల ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను కోరారు. మెడికల్ సిబ్బందితో అవసరమైన వద్ద శిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్ కు వివిధ ప్రాంతాల నుండి దేశాల నుండి డెలిగేట్స్ వస్తున్న సందర్భంగా విమానాశ్రయం నుండి గ్లోబల్ సమ్మిట్ నిర్వహించే ప్రాంతం వరకు రోడ్లు పరిశుభ్రంగా ఉండాలని, గ్లోబల్ సమ్మిట్ నిర్వహించే ప్రాంతంలో పారిశుద్ధ్యం చేపట్టాలని చెత్తను ఎప్పటికప్పుడు తరలించాలని, రోడ్లపై ఎక్కడ ఎలాంటి చెత్త లేకుండా చూడాలని సూచించారు. మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అగ్నిపక శాఖ అధికారులు ఎలాంటి సంఘటనలు జరగకుండ చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లుకు తావ్వివకుండా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరూ తమ విధులని బాధ్యతో నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ప్రోటోకాల్ సెక్రటరీ నర్సింహా రెడ్డి, అధికారులు ప్రేమ్ రాజ్, హైదరాబాద్ మెట్రోపాలిటన్ నీటి సరఫరా బోర్డు ఎండి కె.అశోక్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి, ఆర్ అండ్ బి, ఫైర్ సేఫ్టీ, ట్రాన్స్పోర్ట్, ఆర్టీసీ, టిజిఎస్పీడిసిఎల్, టూరిజం, ఆరోగ్య శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీలో చెరకు గానుగ ప్రారంభించిన మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు

- దేశంలో తొలి సారిగా టన్ను చెరుకు సరఫరా చేసిన రైతుకు అరకిలో పంచదార ఉచితం మాజీ ఎంపీ నామ
- రైతు బిడ్డగా రైతుల కష్టాలు తెలుసు మాజీ ఎంపీ నామ


**రైతన్నలకు అండగా ఉంటా మాజీ ఎంపీ నామ**



**ఖమ్మం: (నగర నిజం బ్యూరో) డిసెంబర్ 1:** ఖమ్మం డిసెంబర్ :1 ప్రజా సంచలన తీర్పు : నేలకొండపల్లి మండలం, రాజేశ్వరపురం గ్రామం లోని మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ 2025-26 సీజన్ చెరకు గానుగ సోమవారం ఉదయం ఘనంగా ప్రారంభమైంది. బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు, కర్మాగార వ్యవస్థాపకులు నామ నాగేశ్వరరావు, చిన్నమ్మ దంపతులు ఫ్యాక్టరీ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని చెరకు గానుగ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రైతులను నామ ఆప్యాయంగా పలకరించి, వారి బాగోగులు గురించి తీసుకున్నారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ కర్మాగారం కొన్నప్పటి నుండి ఆర్థికంగా భారీ నష్టాలు వస్తున్నప్పటికీ ఒక రైతు బిడ్డగా రైతుల కష్టాలు తెలిసిన వాడిగా రైతన్నలకు అండగా ఉంటూ రైతు శ్రేయస్సు దృష్ట్యా కర్మాగారాన్ని నడిపిస్తున్నాము అని తెలిపారు. దేశంలోనే తొలి సారిగా రైతు సోదరుల కోరిక మేరకు టన్ను చెరుకు సరఫరా చేసిన రైతులకు అరకిలో పంచదార 2026-27 గానుగ సీజన్లో ఉచితంగా ఇస్తామని నామ ప్రకటించారు. ఈ కర్మాగారం అభివృద్ధికి మేనేజింగ్ డైరెక్టర్ నామ కృష్ణయ్య అహర్నిశలు కృషి చేస్తున్నారని, భవిష్యత్తులో కూడా సిబ్బంది అంకిత భావంతో పని చేస్తూ ముందుకు సాగాలన్నారు. కర్మాగారాన్ని నమ్ముకొని దాని వెనుక వేలాది మంది రైతులు, వందలాది కుటుంబాల జీవనం ఉందని, అందుకే ఎన్ని కష్టాలు, నష్టాలూ వచ్చినప్పటికీ నిబద్ధతతోనూ ఈ కర్మాగారాన్ని ముందుకు తీసుకుపోతున్నామని నామ స్పష్టం చేశారు. రైతు సోదరులందరూ చెరకు విరివిగా సాగు చేసి కర్మాగారం అభివృద్ధికి తోడ్పడటంతో పాటు రైతు సోదరులు అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నామన్నారు. రైతులు అభివృద్ధి తనకు ముఖ్యమని, రైతులతోనే కర్మాగారం ముందుకు సాగుతుందని నామ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ఏ చెక్కర కర్మాగారం ఇవ్వని విధంగా టన్నుకు అత్యధిక మద్దతు ధర ఇవ్వడంతో పాటు, రైతులకు ప్రభుత్వం ప్రకటించిన సబ్సిడీకి కంటే మధుకాన్ చెక్కర కర్మాగారం అధిక సబ్సిడీ ఇవ్వడం విశేషంగా చెప్పుకోవచ్చు. దేశీయంగా అనేక రాష్ట్రాల్లో చెక్కర పరిశ్రమలు మూతబడుతున్నప్పటికీ తెలంగాణ బిడ్డగా చెరకు రైతుల సంక్షేమం కొరకు కర్మాగారాన్ని నడిపిస్తూ కృషి చేస్తున్న నామను రైతన్నలు పెద్ద ఎత్తున అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల చెరకు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని చెరకు గానుగ ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కేన్ అసిస్టెంట్ కమిషనర్ రవీందర్ రావు, ఏవిపి వై. కోటయ్య, డీజీఎం కేన్ అప్పారావు, ఏజీఎం హెచ్ఆర్ నరేష్, విభాగాధిపతులు, ఫ్యాక్టరీ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో పాల్గొని కార్యక్రమాన్ని శోభాయమానం చేశారు.


## నూతి ప్రమాణ స్వీకార వేళ ఖమ్మంలో కాంగ్రెస్ భారీ వాహనాల ర్యాలీ

- 100కిపైగా కార్లు, 300కి పైగా ద్విచక్రవాహనాలతో శ్రీ శ్రీ సర్కిల్ నుంచి సంజీవ్ రెడ్డి భవన్ వరకు
- తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర నాయకుడు కటికల రాజేష్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహణ



**ఖమ్మం: (నగర నిజం బ్యూరో)** ఖమ్మం నగరం సోమవారం కాంగ్రెస్ ర్యాలీతో కోలాహలం సంతరించుకుంది. జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా నూతి సత్యనారాయణ గౌడ్ ప్రమాణ స్వీకారం చేసుకుంటున్న సందర్భంగా... తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర నాయకుడు కటికల రాజేష్ నేతృత్వంలో భారీ వాహన ర్యాలీ నిర్వహించారు. శ్రీ శ్రీ సర్కిల్ నుంచి సుమారు 100 కార్లు... 300కు పైగా ద్విచక్ర వాహనాలతో ప్రారంభమైన ఈ ర్యాలీ రోటరీ నగర్, ఇందిరానగర్, ఇల్లందు క్రాస్ రోడ్డు, పాత కలెక్టరేట్, జెడ్పీ సెంటర్, పాత ఎల్ఐసీ ఆఫీస్, వైరా రోడ్ మీదుగా పాత బస్టాండ్ సెంటర్‌లోని సంజీవరెడ్డి భవన్ వరకు ఉత్సాహభరితంగా సాగింది. ర్యాలీ జెడ్పీ సెంటర్ కు చేరుకోన్న సమయంలో భారీ గజమాల వేసి నూతి సత్యనారాయణను కటికల రాజేష్ ఘనంగా సత్కరించారు. అదేవిధంగా బాధ్యతలు స్వీకరించాక నూతి సత్యనారాయణకు రాజేష్ పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించారు. ర్యాలీ సాగిన ప్రతి చోటా కాంగ్రెస్ కార్యకర్తలు నూతి సత్యనారాయణకు ఘన స్వాగతం పలికారు. ఆయన కదులుతున్న వాహనం మీద పూల వర్షం కురిపిస్తూ తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. బాణాసంచాలు కాలుస్తూ... కార్యకర్తలు జై కాంగ్రెస్ నినాదాలు చేయడంతో ఖమ్మం నగరం మొత్తం పండుగ వాతావరణం సంతరించుకుంది.

## కోనాయిపల్లి సర్పంచ్ బరిలో భాష బోయిన చంద్రశేఖర్ ముదిరాజ్



**మెదక్ బ్యూరో: నగర నిజం:** మనోహరాబాద్ మండలంలోని కోనాయిపల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా భాష బోయిన చంద్రశేఖర్ ముదిరాజ్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ సందర్భంగా వార్డు సభ్యులు దుర్గం బాలేష్ గౌడ్, బక్క సురేష్, శెట్టి రాజు, గౌరారం మంజుల, చిరుమని పావని, చిరుమని రాజు, రావెల్లి అర్జున్, చిరుమని దశరథ, చిరుమని బాబు, చెరుమని శ్రీనివాస్, శెట్టి శ్రీకాంత్, భవాని పెద్ద నరసింహులు, భవాని మల్లేష్, భాష బోయిన భాస్కర్, భాష బోయిన మహేష్‌తో పాటు గ్రామ యువత, పెద్దలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE